


TG/TEL/25/A3731

# నిజం

దృష్టి తెలుగు న్యూస్



WANTED

రిపోర్టర్లు కావలెను

నిజం దృష్టి తెలుగు న్యూస్

దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని అన్ని జిల్లా కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సెల్: 9247842354



హైదరాబాద్ ఎడిటర్: వరుదు సుజాత సంపుటి:-1 సంచిక:-219 పేజీలు:-4 బుధవారం 22- 07 - 2026

SIMULTANEOUSLY PRINTED AT ADHILABAD I HYDERABAD |NALGONDA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | WARANGAL | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ANANTAPUR | GUNTUR| KADAPA | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM


## ఇరాన్ అణు రహస్యం పర్వతం కిందకి వేల సెంట్రిఫ్యూజ్‌లు!

- పికాక్స్ పర్వతం కిందకి వేల సెంట్రిఫ్యూజ్‌లను తరలించిన ఇరాన్
- ఇజ్రాయెల్, అమెరికా దాడుల నుంచి రక్షణ కోసమే ఈ చర్య
- గత ఏడాది దాడుల తర్వాత రహస్యంగా తరలింపు జరిగిందని ఇజ్రాయెల్ నిఘా వర్గాల వెల్లడి



ఇరాన్ తన అణు కార్యక్రమాన్ని మరింత రహస్యంగా కొనసాగిస్తోందని, వేల సంఖ్యలో యురేనియం శుద్ధి చేసే సెంట్రిఫ్యూజ్‌లను అత్యంత సురక్షితమైన భూగర్భ కేంద్రానికి తరలించిందని ఇజ్రాయెల్ నిఘా వర్గాలు వెల్లడించాయి. - మిగతా 2 లో

## హమాస్ కొత్త అధినేతగా ఖలీల్ అల్ హయ్యా

- 2024 అక్టోబర్‌లో ఇజ్రాయెల్ దాడుల్లో యాహ్యా సిన్వర్ హతం
- అంతర్గత ఎన్నికల ద్వారా బాధ్యతలు చేపట్టిన హమాస్ సీనియర్ నేత
- ఖతార్ కేంద్రంగా పనిచేస్తున్న ఖలీల్ అల్ హయ్యా
- చర్చల్లో హమాస్ తరఫున ముఖ్య సంప్రదింపులకర్తగా హయ్యా
- ఇజ్రాయెల్ దాడుల నుంచి ప్రాణాలతో బయటపడిన 64 ఏళ్ల నేత



ఇరాన్‌తో అత్యంత సన్నిహిత సంబంధాలు కలిగిన నాయకుడిగా అంతర్జాతీయ గుర్తింపు పాలస్తీనా సాయుధ పోరాట గ్రూప్ హమాస్ తమ నూతన అత్యున్నత నాయకుడిగా ఖలీల్ అల్ హయ్యాను అధికారికంగా ఎన్నుకుంది. - మిగతా 2 లో

## రాజకీయ నాటకాలు వద్దు

### కాంగ్రెస్‌పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం



- ప్రధాని నివాసం వద్ద కాంగ్రెస్ నిరసనపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం
- పార్లమెంటులో చర్చించకుండా రాజకీయం చేస్తున్నారని మండిపాటు
- వరుస ఎన్నికల్లో ఓడినా కాంగ్రెస్ తీరు మారడం లేదని వ్యాఖ్య
- బాధ్యతాయుత ప్రతిపక్షం కావాలి కానీ, నిరంతరం ఆందోళన చేసేది కాదంటూ హితవు

కాంగ్రెస్ పార్టీ తీరుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పార్లమెంటు - మిగతా 2 లో

# ఆగస్టు 30లోగా తనిఖీలు పూర్తి కావాలి

- బీసీ గురుకులాలపై మంత్రి పొన్నం ఆదేశాలు
- విద్యార్థులకు విద్యతో పాటు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడమే లక్ష్యమన్న పొన్నం
- ప్రతి ఆర్‌సీవో కచ్చితంగా వారానికి మూడు రోజులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆదేశం
- తాను కూడా ప్రతి నెల కనీసం 15 గురుకులాల్లో తనిఖీలు నిర్వహిస్తానని వెల్లడి




తెలంగాణ రాష్ట్రంలోని బీసీ గురుకుల విద్యాసంస్థల నిర్వహణ, విద్యార్థుల వసతులపై రాష్ట్ర

## ఉత్తమ్ కుమార్ రెడ్డి మాటలు నమ్మిన రైతులు తీవ్రంగా నష్టపోయారు



- దేవాదుల నుంచి నీళ్లు రాక రైతులు నష్టపోయారన్న హరీశ్
- దేవాదుల కింద ఎన్ని రిజర్వాయర్లు ఉన్నాయో కూడా ఉత్తమ్ కు తెలియదని ఎద్దేవా
- నీళ్ల నిర్వహణపై ప్రభుత్వానికి అవగాహన లేదని విమర్శ

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యలను నమ్మి దేవాదుల ప్రాజెక్టు కింద నారుమడులు పోసుకున్న - మిగతా 2 లో

### విద్యార్థుల ఆందోళనల వేళ నీట్ లీక్‌పై

# ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు

- నీట్ పేపర్ లీక్ దోషులకు అత్యంత కఠిన శిక్ష విధించాలన్న ప్రధాని మోదీ
- పరీక్షల నిర్వహణకు పటిష్టమైన వ్యవస్థను నిర్మించాలని సూచన
- పార్లమెంటు ముట్టడికి యత్నించిన విద్యార్థులపై లాఠీఛార్జ్, టియర్ గ్యాస్ ప్రయోగం
- విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ఆందోళనకారుల డిమాండ్
- నిరసనకారులతో కేంద్ర మంత్రి జేపీ నడ్డా చర్చలు.. కొనసాగుతున్న ఉత్కంఠ




దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఈ ఘటనకు బాధ్యులైన వారికి అత్యంత కఠినమైన శిక్ష విధించాలని ఆయన పిలుపునిచ్చారు. పేపర్ లీక్‌లను నిరోధించడం

## ప్రధాని మోదీ నివాసం వద్ద హైడ్రామా



- రాహుల్ గాంధీ, ప్రియాంకలను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- నీట్ వివాదం, విద్యార్థులపై లాఠీఛార్జి అంశాలపై మోదీ నివాసం వద్ద కాంగ్రెస్ నిరసన
- రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఇతర కాంగ్రెస్ నేతలను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- విద్యాశాఖ మంత్రి రాజీనామాకు పట్టుబట్టడంతో విఫలమైన చర్చలు
- అమిత్ షా ప్రకటన చేయాలని డిమాండ్ చేసిన కాంగ్రెస్

నీట్ పరీక్షల వివాదం, విద్యార్థులపై లాఠీచార్జి అంశాలు దేశ రాజధాని ఢిల్లీలో - మిగతా 2 లో

## ‘సమాధానం చెప్పాల్సింది లాఠీలతో కాదు’

### కాక్రోచ్ పార్టీ ర్యాలీకి కేటీఆర్ మద్దతు



- ప్రతి పౌరుడికి ప్రశ్నించే హక్కు ఉందని వ్యాఖ్య
- విభేదాల గొంతు నొక్కే ప్రయత్నం ఆపాలంటూ కేంద్రానికి చురకలు
- విద్యార్థులకు సంఘీభావం ప్రకటించిన బీఆర్ఎస్ నేత
- ఈ ప్రతిఘటనను పది నెలల క్రితమే ఊహించినట్లు వెల్లడి

నీట్ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంపై దేశవ్యాప్తంగా విద్యార్థుల ఆందోళనలు కొనసాగుతున్న - మిగతా 2 లో

## ‘బట్టలు పెట్టి పట్టాలిస్తా’

### మంగళగిరిలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి లోకేశ్



- మంగళగిరిలో ఇచ్చిన ప్రధాన హామీని నెరవేర్చిన మంత్రి లోకేశ్
- ‘మన ఇల్లు -- మన లోకేశ్’ కార్యక్రమంలో 3 వేల మందికి పట్టాల పంపిణీ
- సుమారు రూ.1000 కోట్ల విలువైన భూమికి శాశ్వత హక్కులు
- మంగళగిరిని దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్న మంత్రి
- డబుల్ ఇంజన్ సర్కార్‌తో రాష్ట్రాభివృద్ధి వేగవంతం అవుతుందన్న భరోసా

ఎన్నికల సమయంలో ఇచ్చిన కీలక హామీని నెరవేరుస్తూ, ‘బట్టలు పెట్టి పట్టాలిస్తా’ అన్న మాటను - మిగతా 2 లో

## గల్లా మాధవి ఏ దావా వేసినా ఎదుర్కొంటా



- గుంటూరులో మహిళపై దాడి చేసిన ఘటనపై తన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నానన్న అంబటి
- ఈ ఘటనను గల్లా మాధవి సెటిల్‌మెంట్ చేయడానికి యత్నించారని ఆరోపణ
- ఘటన జరిగిన వెంటనే పోలీసులు కేసు ఎందుకు నమోదు చేయలేదని ప్రశ్న

గుంటూరులో మహిళను వివస్త్రను చేసి దాడి చేసిన ఘటనపై ఎమ్మెల్యే గల్లా మాధవిపై తాను - మిగతా 2 లో

## ఏపీలో యూఏఈ ఫుడ్ క్లస్టర్

# దావోస్ ఒప్పందానికి కీలక ముందడుగు

- దావోస్‌లో కుదిరిన ఒప్పందానికి కార్యరూపం
- ముఖ్యమంత్రి చంద్రబాబుతో యూఏఈ ఆర్థిక మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ భేటీ
- మామిడి, అరటి వంటి ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్ కల్పనే లక్ష్యం
- ఏపీ ప్రభుత్వం, యూఏఈ మధ్య కుదిరిన కీలక భాగస్వామ్యం




ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ దిశగా కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ ఏడాది దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో కుదిరిన మరో కీలక ఒప్పందం

TG/TEL/25/A3731
నిజం
దృష్టి తెలుగు న్యూస్
బుధవారం 22- 07 - 2026

## గల్లా మాధవి ఏ దావా వేసినా ఎదుర్కొంటా

మొదటిపేజీ తరువాయి – చేసిన ఆరోపణలకు పూర్తిస్థాయిలో కట్టుబడి ఉన్నానని వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు స్పష్టం చేశారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఎమ్మెల్యే మాధవి స్వయంగా ఈ వ్యవహారాన్ని సెటిల్‌మెంట్ చేయడానికి ప్రయత్నించారని సంచలన వ్యాఖ్యలు చేశారు. తనపై పరువునష్టం దావా వేస్తానని చెబుతున్న సోదరి మాధవికి, నిరభ్యంతరంగా దావా వేసుకోవచ్చని తాను సవాల్ విసురుతున్నానని, ఎలాంటి న్యాయపరమైన దావానైనా ఎదుర్కొనేందుకు తాను సిద్ధంగా ఉన్నానని తేల్చిచెప్పారు. మహిళపై దాడి జరిగిన వెంటనే పోలీసులు ఎందుకు కేసు నమోదు చేయలేదని నిలదీశారు. ఎమ్మెల్యే మాధవి నేరుగా ఫోన్ చేసి చెప్పడం వల్లే పోలీసులు చర్యలు తీసుకోకుండా ఉపేక్షించారని ఆరోపించారు. గుంటూరు నడిరోడ్డుపై ఒక మహిళను వివస్త్రను చేయడానికి ప్రధాన కారణం ఎమ్మెల్యే మాధవినేనని, ఒక టీడీపీ నేత ఒక మహిళ బట్టలిప్పదీసి కూర్చోబెట్టడం అత్యంత దారుణమైన విషయమని మండిపడ్డారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు ఒక మహిళకు రాగా, ఆమె వాటిని అందరికీ పంపించిందని, కానీ ఇప్పుడు ఆ మహిళనే టార్గెట్ చేస్తూ ఆమె సెల్ ఫోన్‌ను లాక్కున్నారని అంబటి తెలిపారు. ఆ వీడియోలు బయటకు రాకపోతే అసలు పోలీసులు కేసే నమోదు చేసేవారు కాదని దుయ్యబట్టారు. చట్టప్రకారం నడుచుకోకుండా ఎమ్మెల్యే చెప్పినట్లు వింటే భవిష్యత్తులో పోలీసులపైనే నిందలు పడతాయని హెచ్చరించారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని... హోంశాఖ, పోలీస్ వ్యవస్థ పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించిన ఆయన, వచ్చే ఎన్నికల్లో ప్రజలే, ముఖ్యంగా మహిళలు ఈ ప్రభుత్వానికి పెద్ద దావా వేస్తారని వ్యాఖ్యానించారు.

## రాజకీయ నాటకాలు వద్దు

మొదటిపేజీ తరువాయి – సమావేశాల వేళ సభలో చర్చల్లో పాల్గొనకుండా, ప్రధానమంత్రి నివాసం వెలుపల నిరసనల పేరుతో రాజకీయ నాటకాలకు తెరలేపడం దురదృష్టకరమని ఆయన వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాల బాధ్యత పార్లమెంటులో ప్రశ్నలు అడగటం, చర్చలు జరపడమే తప్ప, సభా కార్యకలాపాలకు విఘాతం కలిగించడం కాదని ఆయన హితవు పలికారు. సభలో చర్చకు ఆస్కారం లేకుండా పదేపదే అంతరాయం కలిగిస్తూ, వాయిదాలకు కారణమవుతున్న కాంగ్రెస్, బయటకు వచ్చి ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందంటూ నాటకాలాడుతోందని కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఇది బాధ్యతాయుతమైన ప్రతిపక్షం చేయాల్సిన పని కాదని, ప్రజాస్వామ్యాన్ని అస్థిరపరిచే కుట్ర అని ఆయన ధ్వజమెత్తారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ) విధించి ప్రజాస్వామ్యాన్ని కాలరాసిన కాంగ్రెస్ పార్టీ, నేడు ప్రజాస్వామ్యం విలువల గురించి మాట్లాడటం హాస్యాస్పదమని విమర్శించారు. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, అసోం, పుదుచ్చేరి వంటి అనేక రాష్ట్రాల ఎన్నికల్లో ప్రజలు ఇప్పటికే కాంగ్రెస్‌ను తిరస్కరించారని కిషన్ రెడ్డి గుర్తు చేశారు. ఆ పార్టీ ప్రజాసేవ కంటే రాజకీయ అవకాశవాదానికే పెద్దపీట వేస్తుందని, ప్రజలు ఇప్పటికే వారి నిజస్వరూపాన్ని గుర్తించారని ఆయన పేర్కొన్నారు. నిరసనలో భాగంగా కాంగ్రెస్ నేతలు ప్రతీకాత్మకంగా చేతులకు సంకెళ్లు వేసుకోవడంపై ఆయన ఎద్దేవా చేస్తూ, ఆ పార్టీ రాజకీయ ఆకాంక్షలకు భారత ప్రజలు ఎప్పుడో సంకెళ్లు వేశారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్‌కు నిజంగా వాదనలు వినిపించాలనే చిత్తశుద్ధి ఉంటే పార్లమెంటులో చర్చకు రావాలని ఆయన సవాల్ విసిరారు. దేశానికి బాధ్యతాయుతమైన ప్రతిపక్షం అవసరమే కానీ, నిరంతరం గందరగోళం సృష్టించే ప్రతిపక్షం కాదని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.


## ఉత్తమ్ కుమార్ రెడ్డి మాటలు నమ్మిన రైతులు తీవ్రంగా నష్టపోయారు

మొదటిపేజీ తరువాయి – రైతులు ఇప్పుడు నీళ్లు లేక తీవ్రంగా నష్టపోయారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి మాటలు నమ్మి నాట్లు వేసుకుంటే, ఇప్పుడు నీళ్లు రాక ఆ నారుమడులన్నీ ముదిరిపోయి పుచ్చిపోయే పరిస్థితి వచ్చిందని మండిపడ్డారు. దేవాదుల నుంచి 38.16 టీఎంసీల నీటిని ఎత్తిపోసి, 22 రిజర్వాయర్లను నింపి ప్రతి ఎకరాకు సాగునీరు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం డైలాగులు కొట్టిందని విమర్శించారు. అసలు ఆ నీళ్ల మంత్రికి దేవాదుల కింద ఎన్ని రిజర్వాయర్లు ఉన్నాయో కూడా తెలియదని హరీశ్ ఎద్దేవా చేశారు. అసలు కాంగ్రెస్ ప్రభుత్వానికి నీళ్ల నిర్వహణపై కనీస అవగాహన లేదని విమర్శించారు. దేవాదుల అనేది బీఆర్ఎస్ నిర్మించిన ప్రాజెక్టు అని, ఆ విషయం కూడా కాంగ్రెస్ నాయకులకు తెలియకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. కాళేశ్వరం విషయంలో కుంటిసాకులు చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేసిన ప్రభుత్వం... మరి దేవాదుల వద్ద నీళ్లు ఎత్తడానికి ఏం అడ్డంకి వచ్చిందో సమాధానం చెప్పాలని నిలదీశారు. తాను ప్రెస్ మీట్ పెట్టి నిలదీసిన తరవాతే మంత్రులు హెలికాప్టర్ వేసుకుని అక్కడికి పరిగెత్తారని తెలిపారు. రేపే మోటార్లు నడుపుతామని మంత్రులు ఒకరిని మించి ఒకరు ఉపన్యాసాలు దంచారని, కానీ ఎనిమిది రోజులు గడిచినా ఇప్పటికీ 10 మోటార్లు కూడా స్టార్ట్ కాలేదని ఎద్దేవా చేశారు. మంత్రులు వెళ్లిన రోజు ఏడు మోటార్లు నడిస్తే, తెల్లారేసరికి అవి ఐదుకి పడిపోయాయని, కాంగ్రెస్ మంత్రుల మాటలు కోటలు దాటుతున్నాయే తప్ప చేతల్లో శూన్యమని అన్నారు.ం

## ఆగస్టు 30లోగా తనిఖీలు పూర్తి కావాలి

మొదటిపేజీ తరువాయి – బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కఠిన నిబంధనలు విధించారు. బీసీ గురుకుల రీజనల్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్‌లతో (ఆర్‌సీవో) కీలకమైన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన... రాబోయే ఆగస్టు 30వ తేదీ నాటికి రాష్ట్రంలోని అన్ని బీసీ గురుకుల విద్యాసంస్థల్లో క్షేత్రస్థాయి తనిఖీలను పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన గడువు విధించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పూర్తి సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడమే ప్రభుత్వ ప్రాధాన్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ విధివిధానాల్లో భాగంగా ప్రతి ఆర్‌సీవో కచ్చితంగా వారానికి మూడు రోజులు క్షేత్రస్థాయిలో పర్యటించి, కనీసం ఆరు గురుకుల విద్యాసంస్థలను నేరుగా సందర్శించాలని మంత్రి ఆదేశించారు. విధుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని హెచ్చరించిన ఆయన, స్వయంగా తాను కూడా ప్రతి నెలా కనీసం 15 గురుకులాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని వెల్లడించారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా ఎక్కడా ఫుడ్ పాయిజనింగ్ వంటి ఘటనలు జరగకుండా ఆహార నాణ్యతపై ప్రత్యేక నిఘా పెట్టాలని అధికారులకు సూచించారు. చదువుతో పాటు క్రీడలు, కళలు, వ్యక్తిత్వ వికాసానికి ప్రాధాన్యమిస్తూ, ఒత్తిడి తగ్గించేందుకు సైకాలజిస్టులతో ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించాలని కోరారు. మరొక వైపు సొంత భవనాలు లేని గురుకులాలకు భూముల సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా మూసీ గురుకులానికి సొంత భవన నిర్మాణానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాలకు కేటాయించే నిధుల్లో ఆరు శాతాన్ని అత్యవసర మరమ్మతులకు వినియోగించుకునేలా అనుమతించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి గురుకులంలో రెయిన్‌వాటర్ హార్వెస్టింగ్ విధానాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని, విద్యార్థుల భాగస్వామ్యంతో విస్తృతంగా మొక్కలు నాటించి వాటిని సంరక్షించే బాధ్యతలను కూడా వారికి అప్పగించాలని ఆర్‌సీవోలకు మంత్రి పొన్నం ప్రభాకర్ దిశానిర్దేశం చేశారు.

## ‘సమాధానం చెప్పాల్సింది లాఠీలతో కాదు’



మొదటిపేజీ తరువాయి – వేళ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. యువత ఆవేదనను పట్టించుకోకపోతే దేశంలో ‘జెన్–జెడ్’ ఉద్యమం తప్పదని తాను పదినెలల కిందటే చెప్పానని గుర్తుచేశారు. ఢిల్లీలో జరిగిన నిరసనల తర్వాతైనా కేంద్రం జవాబుదారీతనం చూపించి, విద్యా వ్యవస్థలో సంస్కరణలు చేపట్టాలని ఎక్స్ వేదికగా డిమాండ్ చేశారు. ఢిల్లీలో నిరసన వ్యక్తం చేసిన విద్యార్థులపై పోలీసులు లాఠీఛార్జి చేయడం, బాష్పవాయు గోళాలు ప్రయోగించడాన్ని కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సింది లాఠీలతో కాదని, రాజ్యాంగం ప్రతి పౌరుడికి ప్రశ్నించే హక్కు కల్పించిందని పేర్కొన్నారు. విభేదాల గొంతు నొక్కే ప్రయత్నాలను కేంద్రం వెంటనే ఆపాలని, జవాబుదారీతనం కోసం పోరాడుతున్న విద్యార్థులకు తాను సంఘీభావం ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఇదే అంశంపై తెలంగాణ కాంగ్రెస్ కూడా సోమవారం రాత్రి హైదరాబాద్‌లో ర్యాలీ నిర్వహించింది. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజహరుద్దీన్ పాల్గొన్నారు. నీట్ ప్రశ్నపత్రం లీక్‌కు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని పొన్నం డిమాండ్ చేశారు. మరోవైపు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా ఢిల్లీలో నిరసన తెలిపిన విద్యార్థులకు మద్దతు ప్రకటిస్తూ, పోలీసుల చర్యలను ఖండించారు.

## ‘బట్టలు పెట్టి పట్టాలిస్తా’

మొదటిపేజీ తరువాయి – నిలబెట్టుకున్నానని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. మంగళగిరిని దేశంలోనే ఒక ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ సెంటర్‌లో ‘మన ఇల్లు -- మన లోకేశ్’ కార్యక్రమం కింద మంగళగిరి, తాడేపల్లి మండలాలకు చెందిన సుమారు 3 వేల మంది పేదలకు శాశ్వత భూహక్కు పట్టాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. “దశాబ్దాలుగా తమ ఇళ్లు, స్థలాలను ఎవరైనా లాక్కుంటారేమోనన్న భయంతో బతికిన ప్రజలకు ఈ రోజుతో ఆ భయం తొలగిపోయింది. కూటమి ప్రభుత్వం మీకు శాశ్వత హక్కును కల్పిస్తోంది. సుమారు రూ.1000 కోట్ల విలువైన ఈ భూమి ఇకపై మీ సొంతం. అవసరాలకు బ్యాంకులో పెట్టి రుణం కూడా తీసుకోవచ్చు” అని భరోసా ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక ఇచ్చిన మాట నిలబెట్టుకుంటానని చెప్పానని, ఈ రోజు ఆ హామీని నెరవేర్చడం సంతోషంగా ఉందని తెలిపారు. 2019 ఎన్నికల్లో ఓటమి తర్వాత ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నానని లోకేశ్ గుర్తుచేసుకున్నారు. “కొడుకును గెలిపించుకోలేకపోయావని మా నాన్నను కూడా అవమానించారు. కానీ, ఐదేళ్లు మీ మధ్యే ఉండి మీ మనసు గెలుచుకోవాలని నిర్ణయించుకున్నా. 2024 ఎన్నికల్లో రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీలలో ఒకటి ఇచ్చి నన్ను గెలిపించారు. మీరిచ్చిన ఈ బలమే నన్ను ముందుకు నడిపిస్తోంది” అని ఆయన భావోద్వేగంగా ప్రసంగించారు. కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని జోడెడ్ల బండిలా ముందుకు తీసుకెళ్తోందని లోకేశ్ అన్నారు. ‘రూ.4 వేల పింఛను’, ‘తల్లికి వందనం’, ‘అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ’ వంటి హామీలను అమలు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇంకా పూర్తిగా చక్కబడలేదని, రూపాయి ఆదాయానికి రూ.1.40 పైసల ఖర్చు ఉందని, అయినప్పటికీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో టీడీపీ, జనసేన, బీజేపీల డబుల్ ఇంజన్ సర్కార్ ఉందని, రాష్ట్రాభివృద్ధికి కేంద్రం అన్ని విధాలా సహకరిస్తోందని లోకేశ్ పేర్కొన్నారు. విశాఖ రైల్వే జోన్, పోలవరం, అమరావతికి నిధుల కేటాయింపు వంటి అంశాల్లో ప్రధాని నరేంద్ర మోదీ అందిస్తున్న సహకారానికి ధన్యవాదాలు తెలిపారు. కష్టకాలంలో అండగా నిలిచిన పవన్ కల్యాణ్‌కు జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు. అభివృద్ధి, సంక్షేమంతో పాటు యువతకు ఉద్యోగాలు కల్పించే దిశగా ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నామని, ఈ ప్రజా ప్రభుత్వాన్ని ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## ఏపీలో యూఏఈ ఫుడ్ క్లస్టర్.. దావోస్ ఒప్పందానికి కీలక ముందడుగు









కార్యరూపం దాల్చే దిశగా ముందడుగు పడింది. రాష్ట్రంలో ఫుడ్ క్లస్టర్ ఏర్పాటు చేసేందుకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) ప్రభుత్వం ముందుకు వచ్చింది. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో యూఏఈ ఆర్థిక, పర్యాటక శాఖ మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రీ నేతృత్వంలోని ప్రతినిధి బృందం భేటీ అయింది. ఈ ఏడాది దావోస్ పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో జరిపిన చర్చల సందర్భంగా ఏపీలో ఫుడ్ క్లస్టర్ ఏర్పాటుకు యూఏఈ సంసిద్ధత వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఆ ఒప్పందాన్ని ఆచరణలోకి తీసుకురావడంలో భాగంగా యూఏఈ ప్రతినిధులు అమరావతికి వచ్చారు. ఆహార శుద్ధి రంగంలో ఆంధ్రప్రదేశ్‌లో ఒక పూర్తిస్థాయి వ్యాల్యూచైన్ ఏర్పాటు చేయాలని యూఏఈ నిర్ణయించింది. దీనికోసం ఏపీ ప్రభుత్వం, యూఏఈ మధ్య అధికారికంగా భాగస్వామ్యం కుదిరింది. ఈ భాగస్వామ్యం ద్వారా రాష్ట్రంలో అధికంగా పండే మామిడి, అరటి, కోకో వంటి ఉద్యాన ఉత్పత్తులను శుద్ధి చేసి, నాణ్యతా ప్రమాణాలతో ప్యాక్ చేసి, అంతర్జాతీయ మార్కెట్లకు తరలించేందుకు అవసరమైన వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. ఇది రాష్ట్రంలోని రైతులకు మేలు చేయడంతో పాటు, ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ కీలక సమావేశంలో యూఏఈ ప్రతినిధులతో పాటు రాష్ట్ర మంత్రి టీజీ భరత్, ఫుడ్ ప్రాసెసింగ్, పరిశ్రమల శాఖల ఉన్నతాధికారులు, ఏపీ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు (ఈడీబీ) అధికారులు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ నివాసం వద్ద హైడ్రామా

మొదటిపేజీ తరువాయి – తీవ్ర రాజకీయ ఉద్రిక్తతకు దారితీశాయి. ప్రధాని నరేంద్ర మోదీ నివాసాన్ని ముట్టడించేందుకు యత్నించిన కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాలను ఢిల్లీ పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. వారితో పాటు పలువురు సీనియర్ నేతలు, ఎంపీలను కూడా నిర్బంధంలోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు. ఈ ఘటనతో లోక్ కళ్యాణ్ మార్గ్ వద్ద తీవ్ర హైడ్రామా చోటుచేసుకుంది. నీట్ పరీక్షల్లో అవకతవకలపై పార్లమెంటులో చర్చకు, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆందోళన బాట పట్టింది. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో సమావేశమైన అనంతరం రాహుల్, ప్రియాంక, కేసీ వేణుగోపాల్, పవన్ ఖేరా వంటి సీనియర్ నేతల నేతృత్వంలో కాంగ్రెస్ ఎంపీలు ప్రధాని నివాసం వైపు పాదయాత్రగా బయలుదేరారు. అయితే, వారిని పోలీసులు బారికేడ్లతో అడ్డుకున్నారు. దీంతో కాంగ్రెస్ నేతలు రోడ్డుపై బైఠాయించి ధర్నాకు దిగారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో కేంద్ర ప్రభుత్వం చర్చలకు ప్రయత్నించింది. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్, హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ నిరసన స్థలానికి చేరుకుని రాహుల్ గాంధీతో మాట్లాడారు. పార్లమెంటులో నీట్ అంశంపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు. అయితే, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంటులో ప్రకటన చేయాలని కాంగ్రెస్ నేతలు పట్టుబట్టడంతో చర్చలు విఫలమయ్యాయి.చర్చలు కొలిక్కి రాకపోవడంతో, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ (ఆర్ఏఎఫ్) సహా భారీగా మోహరించిన పోలీసులు చర్యలకు ఉపక్రమించారు. నిరసనకారులను బలవంతంగా అక్కడి నుంచి తరలించారు. ఈ క్రమంలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎం భూపేష్ బఘేల్, రణ్‌దీప్ సూర్జేవాలా, కె. సురేశ్, చరణ్‌జిత్ సింగ్ చన్నీ సహా పలువురు కాంగ్రెస్ నేతలను అదుపులోకి తీసుకుని సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ కూడా నిరసన స్థలానికి వచ్చి కాంగ్రెస్ నేతలకు మద్దతు తెలిపారు. నీట్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని, జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై జరిగిన పోలీసుల దాడిపై విచారణ జరపాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న తమ నేతలను అరెస్ట్ చేయడం ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. మరోవైపు, ప్రధాని నివాసం వంటి అత్యంత కీలకమైన, సున్నితమైన ప్రాంతంలో నిరసనలు చేపట్టడం భద్రతా నిబంధనలను ఉల్లంఘించడమేనని అధికార పక్షం విమర్శిస్తోంది. ఈ ఘటనతో నీట్ వివాదం మరింత వేడెక్కింది.



### ఇరాన్ అణు రహస్యం.. పర్వతం కిందకి వేల సెంట్రిఫ్యూజ్‌లు!

మొదటిపేజీ తరువాయి – నతాంజ్ అణు కేంద్రానికి దక్షిణంగా ఉన్న పికాక్స్ పర్వతం ప్రాంతంలో భూమి లోపల ఇరాన్ కొత్త కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు అమెరికాకు ఇజ్రాయెల్ సమాచారం అందించింది. గత ఏడాది జూన్‌లో ఇరాన్, ఇజ్రాయెల్–అమెరికా మధ్య 12 రోజుల పాటు చోటుచేసుకున్న ఉద్రిక్తతల అనంతరం ఈ తరలింపు ప్రక్రియ జరిగినట్లు తెలుస్తోంది. ఆ దాడుల్లో నతాంజ్, ఫోర్డో, ఇస్ఫహాన్ అణు కేంద్రాలు దెబ్బతినడంతో, కీలక పరికరాలను కాపాడుకునేందుకు ఇరాన్ ఈ చర్యలు చేపట్టింది. ఈ అణు కేంద్రాల్లో యురేనియాన్ని యురేనియం హెక్సాఫ్లోరైడ్‌గా మార్చి, సెంట్రిఫ్యూజ్‌ల ద్వారా ఇరాన్ శుద్ధి చేసింది. అయితే అది ఇప్పటికీ వాయు రూపంలోనే ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. అణుబాంబు తయారీకి ఈ వాయువును లోహంగా మార్చాల్సి ఉంటుంది. ఇందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు ఇరాన్ వద్ద ప్రస్తుతం ఉన్నాయా అనే దానిపై స్పష్టత లేదు.

## విద్యార్థుల ఆందోళనల వేళ నీట్ లీక్‌పై ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు



మొదటిపేజీ తరువాయి – జాతీయ బాధ్యత అని ఉద్ఘాటించారు. ఇవాళ జరిగిన ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ ‘మంగళ్ మిలన్’ సమావేశం అనంతరం కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ఈ వివరాలను మీడియాకు వెల్లడించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావులేని పటిష్ఠమైన (ఫూల్‌ప్రూఫ్) వ్యవస్థను నిర్మించేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ప్రధాని కోరినట్లు రిజిజు తెలిపారు. చట్టసభల్లో ప్రభుత్వానికి మద్దతుగా ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు ఐక్యంగా ఉండాలని ప్రధాని కోరారు. అదే సమయంలో ప్రతిపక్షాలు కూడా పార్లమెంటులో నిర్మాణాత్మకంగా వ్యవహరించాలని, దేశ భవిష్యత్తు, యువత సంక్షేమం కోసం ఎంపీలందరిపైనా ఉమ్మడి బాధ్యత ఉందని మోదీ అన్నట్లు రిజిజు వివరించారు. నీట్ కుంభకోణంపై విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున నిరసనలు తెలుపుతున్న నేపథ్యంలో ప్రధాని వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. నిన్న పార్లమెంటు వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించిన వందలాది మంది విద్యార్థులపై పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించి, లాఠీఛార్జ్ చేశారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. గతంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి నిరుద్యోగ యువతను ‘బొద్దింకలతో’ పోల్చిన వ్యాఖ్యల నేపథ్యంలో ఏర్పడిన ‘కాక్రోచ్ జనతా పార్టీ’ (సీజేపీ) ఈ నిరసనలకు నాయకత్వం వహిస్తోంది. నీట్ పేపర్ లీక్ విషయం తెలిసిన వెంటనే ప్రభుత్వం స్పందించిందని, నిందితుల అరెస్టులకు దారితీసిందని ప్రధాని చెప్పినట్లు రిజిజు వెల్లడించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వెంటనే తిరిగి పరీక్ష నిర్వహించామని మోదీ నొక్కిచెప్పారన్నారు. మరోవైపు ఈ ఉద్యమానికి మద్దతుగా 21 రోజుల పాటు నిరాహార దీక్ష చేసిన సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్‌ను పోలీసులు బలవంతంగా ఆసుపత్రికి తరలించారు. విద్యార్థులపై పోలీసుల దమనకాండను చూశాక, ఆసుపత్రి నుంచే తన దీక్షను కొనసాగిస్తానని ఆయన ప్రకటించారు. ఇదిలా ఉంటే.. తమను ప్రభుత్వం చర్చలకు పిలిచిందని, కేంద్ర మంత్రి జేపీ నడ్డాతో తమ నేతలు సమావేశమై డిమాండ్లతో కూడిన లేఖను సమర్పించారని సీజేపీ తెలిపింది. ఈ సమావేశం స్నేహపూర్వక వాతావరణంలో జరిగిందని అంగీకరించిన నడ్డా, చర్చల ప్రతిపాదన నిరసనకారుల నుంచే వచ్చిందని స్పష్టం చేశారు.

## హమాస్ కొత్త అధినేతగా ఖలీల్ అల్ హయ్యా



మొదటిపేజీ తరువాయి – 2024 అక్టోబర్‌లో ఇజ్రాయెల్ సైన్యంతో జరిగిన ఎదురుకాల్పుల్లో హమాస్ అధినేత యాహ్యా సిన్వర్ మరణించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఐదుగురు సభ్యుల కౌన్సిల్ నేతృత్వంలో కొనసాగిన హమాస్, ఇప్పుడు తన అంతర్గత ఎన్నికల ద్వారా 64 ఏళ్ల ఖలీల్ అల్ హయ్యాను పూర్తిస్థాయి అధినేతగా ప్రకటించింది. ఇస్మాయిల్ హనియే, యాహ్యా సిన్వర్ వంటి అగ్రనేతలు వరుసగా మరణించిన నేపథ్యంలో, ఖతార్ రాజధాని దోహా కేంద్రంగా హమాస్ రాజకీయ వ్యవహారాలను నడిపిస్తున్న అల్ హయ్యా చేతికి సంపూర్ణ నాయకత్వ బాధ్యతలు వచ్చాయి. హమాస్ వ్యవస్థాపక సభ్యుడైన అల్ హయ్యా, గాజాలో ఇజ్రాయెల్ దాడుల వేళ కాల్పుల విరమణ ఒప్పందాలు, బందీల విడుదల అంశాలపై మధ్యవర్తిత్వ చర్చల్లో హమాస్ తరఫున ప్రధాన ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారు. ఇజ్రాయెల్ దాడుల్లో తన కుమారులు, మనవళ్లు సహా కుటుంబ సభ్యులను కోల్పోయిన ఆయన, పలుమార్లు తనపై జరిగిన హత్యాయత్నాల నుంచి సురక్షితంగా బయటపడ్డారు. 2025లో దోహాలో ఆయన ఉన్న ప్రాంగణంపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు జరిపినప్పటికీ ఆయన ప్రాణాలతో బయటపడ్డారు. ఇరాన్, సిరియా వంటి దేశాలతో అత్యంత సన్నిహిత సంబంధాలు కలిగిన అల్ హయ్యా ఎంపికతో, ఇజ్రాయెల్–హమాస్ పోరాటంలో మున్ముందు ఎలాంటి మార్పులు రానున్నాయోనన్న అంశంపై ఆసక్తి నెలకొంది.

నిజం
దృష్టి తెలుగు న్యూస్
బుధవారం 22- 07 - 2026

## సంప్రదాయానికి హారతి.. పర్యావరణానికి ప్రణామం

కేసముద్రం లయన్స్ క్లబ్ వినూత్న వేడుకలు.



కేసముద్రం **జూలై 21 నిజం న్యూస్:** కేసముద్రం లయన్స్ క్లబ్ కేవలం సమాజ సేవలోనే కాదు, భారతీయ సంస్కృతిని కాపాడటంలో మరియు పర్యావరణ పరిరక్షణలోనూ తాము ఎప్పుడూ ముందే ఉంటామని మరోసారి నిరూపించింది. ఆషాఢమాస శుభ సందర్భాన్ని పురస్కరించుకుని క్లబ్ ఆధ్వర్యంలో మహిళల ఆనందోత్సాహాల మధ్య ఘనంగా గోరింటాకు ఉత్సవం నిర్వహించారు. ఈ వినూత్న వేడుకలో పట్టణంలోని మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని, ఒకే వేదికపై సాంప్రదాయబద్ధంగా గోరింటాకు పెట్టుకుంటూ సందడి చేశారు. మారుతున్న కాలంలో మరుగవుతున్న సాంస్కృతిక విలువలను, ఆచారాలను నేటి తరానికి ప్రతిబింబించేలా ఈ కార్యక్రమాన్ని తీర్చిదిద్దారు. పరస్పరం స్నేహభావాన్ని, మహిళల్లో ఐక్యతను పెంపొందించేందుకు ఈ వేదిక ఎంతో దోహదపడిందని పాల్గొన్న మహిళామణులు క్లబ్ నిర్వాహకులపై ప్రశంసల జల్లు కురిపించారు. సంప్రదాయ వేడుకతో పాటు సమాజ శ్రేయస్సును కాంక్షిస్తూ, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఆదేశానుసారం 20వ రోజు హరితహారం కార్యక్రమాన్ని అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహించారు. పచ్చదనాన్ని పెంపొందించే లక్ష్యంతో క్లబ్ సభ్యులు, మహిళలు కలిసి మొక్కలు నాటారు. ప్రకృతిని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని చాటిచెప్పారు. ఈ అభినందనీయ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ ఎర్నం శ్రీరాములు, ట్రెజరర్ వెంకటేష్, చార్టర్ ప్రెసిడెంట్ కటకం చంద్రశేఖర్, ప్రముఖ సభ్యులు నల్ల కిరణ్ మరియు పెద్ద సంఖ్యలో స్థానిక మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

## సాయి రూప ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు అన్నప్రసాదం వితరణ కార్యక్రమం

అన్నదాత సుఖీభవ



వేములవాడ టౌన్ **జూలై 21 నిజం న్యూస్:** వేములవాడ పట్టణంలోని ఈరోజు మధ్యాహ్నం మహాలక్ష్మి వీధి ప్రాథమిక పాఠశాల లో అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సాయిరూప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున అన్న ప్రసాదం వితరణ కార్యక్రమం వాటర్ బాటిల్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు పిల్లి బాబురావు మాట్లాడుతు వారి పేరు మీద అన్న ప్రసాదం వాటర్ బాటిల్స్ ఈ రోజు విద్యార్థులకి పంపిణి చేయడం జరిగింది. అలాగే ప్రతి దాతలకు పేరు పేరు నా ధన్యవాదములు ఈ రోజు మాకు సహకరించిన దాతలు శివరాత్రి అరవింద్ గారి పుట్టినరోజు సందర్భంగా మాకు ఈ కార్యక్రమం సహకరించారు. ఈ కార్యక్రమం లో ట్రస్టు కోశాధికారి దూలం భూమేష్ గౌడ్, ఎద్దండి రాజు ,వాసాల హరిప్రసాద్ ,గౌశీటీ నవీన్,ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు జయ శ్రీ, కిషన్ తదితరులు పాల్గొన్నారు...

**" అన్నం పరబ్రహ్మ స్వరూపం "**
**"దయచేసి ఆహారాన్ని వృధా చేయకండి"**

## వట్టెం నవోదయలో 35 వ ప్రాంతీయ ఖో-ఖో పోటీలు




నాగర్ కర్నూల్ జిల్లా **జూలై 21 నిజం న్యూస్:** బిజినపల్లి మండల కేంద్రంలోని జూలై 22 నుంచి 24 వరకు మూడు రోజుల క్రీడా సమ్మేళనం 5 రాష్ట్రాలు, పుదుచ్చేరి నుంచి 550 మంది విద్యార్థుల పాల్గొనడం 7 జేఎన్వీ క్లస్టర్ల మధ్య ఖో-ఖో పోటీలు అండర్-14, అండర్-17, అండర్-19 విభాగాల్లో పోటీలు బాలురు, బాలికల విభాగాల్లో హోరాహోరీ పోటీలు విజేతలకు జాతీయ స్థాయి పోటీలకు అవకాశం ప్రారంభోత్సవానికి ఎస్పీ డా. సంగ్రామ్‌సింగ్ జి. పాటిల్ ముఖ్య అతిథి జూలై 24న ముగింపు వేడుకతో సమ్మేళనం ముగింపు పీఎం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయం వట్టెం ఆతిథ్యం

## సింగరేణి ఓపెన్‌కాస్ట్ గనుల్లో నిలిచిన బొగ్గు ఉత్పత్తి



మంచిర్యాల, **జూలై 21 నిజం న్యూస్:** మంచిర్యాల జిల్లాలో రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా సింగరేణి బెల్లంపల్లి రీజియన్ పరిధిలోని ఓపెన్‌కాస్ట్ గనుల్లో పనులు పూర్తిగా నిలిచిపోయాయి. శ్రీరాంపూర్, మందమర్రి, బెల్లంపల్లి డివిజన్లలోని గనుల్లోకి భారీగా వర్షపు నీరు చేరడంతో డంపర్లు, ఎక్స్‌కవేటర్లు వంటి భారీ యంత్రాలు కదల్లేని పరిస్థితి ఏర్పడింది. దీని ఫలితంగా బొగ్గు ఉత్పత్తి, ఓవర్ బర్డెన్ (ఓబీ) వెలికితీత మరియు రవాణా కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం కలగడంతో గనుల్లో పనులు ఎక్కడికక్కడ స్తంభించిపోయాయి. ఈ భారీ వర్షాల వల్ల ఒక్కరోజులోనే దాదాపు 32 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తితో పాటు సుమారు 1 లక్షా 80 వేల క్యూబిక్ మీటర్ల ఓబీ వెలికితీతకు అంతరాయం ఏర్పడినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ అంతరాయం సంస్థ మొత్తం ఉత్పత్తి లక్ష్యాలపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని వారు భావిస్తున్నారు. వర్షాలు పూర్తిగా తగ్గుముఖం పట్టిన తర్వాత గనుల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించి, పరిస్థితిని క్షుణ్ణంగా సమీక్షించిన అనంతరం మాత్రమే పూర్తి స్థాయిలో కార్యకలాపాలను పునఃప్రారంభిస్తామని సింగరేణి అధికారులు స్పష్టం చేశారు

## గోపాలపురంలో చెట్ల నరికివేత, భూ కబ్జాలు జోరు - - అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్థుల ఆగ్రహం



తారీకు **జూలై 21 నిజం న్యూస్:** గోపాలపురం, హుజూర్‌నగర్ మండలం: హుజూర్‌నగర్ మండలంలోని గోపాలపురం గ్రామ పరిసరాల్లో అక్రమంగా చెట్లను నరికి, ప్రభుత్వ భూములను కబ్జా చేస్తూ భూమిని చదును చేస్తున్న ఘటనలు స్థానికంగా తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. గ్రామంలోని ఎన్నో ఏళ్లుగా ఉన్న పెద్ద చెట్లను విచక్షణారహితంగా నరికివేయడంతో పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెట్ల నరికివేత కారణంగా వర్షపాతం తగ్గే ప్రమాదం ఉందని, భవిష్యత్ తరాలకు పచ్చని వాతావరణం లేకుండా పోతుందని వారు అంటున్నారు. అంతేకాకుండా, భూమిని భారీ యంత్రాలతో తవ్వి చదును చేసి, మట్టిని ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా తరలించి విక్రయిస్తున్నారని ఆరోపిస్తున్నారు. దీనివల్ల ప్రభుత్వ ఆదాయానికి నష్టం వాటిల్లడమే కాకుండా ప్రకృతి సంపద కూడా నాశనమవుతోందని స్థానికులు చెబుతున్నారు. ఈ అక్రమాలపై సంబంధిత అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్య వైఖరి కారణంగా భూ కబ్జాదారులు మరింత రెచ్చిపోతున్నారని వారు వాపోతున్నారు. గ్రామస్థులు వెంటనే రెవెన్యూ, అటవీ శాఖ, అధికారులు సంయుక్తంగా విచారణ చేపట్టి, అక్రమంగా చెట్లను నరికిన వారిపై, భూమిని కబ్జా చేసిన వారిపై, మట్టిని అక్రమంగా తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే గ్రామంలోని మిగిలిన చెట్లను సంరక్షించి పర్యావరణాన్ని కాపాడాలని కోరుతున్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకిచ్చిన హామీలు వెంటనేఅమలుచేయాలి

టీఎంపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పెరుమాండ్ల.వెంకటేశ్వర్లు (వెంకన్న) డిమాండ్



స్టేషన్ ఘనపూర్, **జూలై 21 నిజం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులను కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి వారికి తగిన న్యాయం చేయాలని తెలంగాణ మాల పోరాట సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పెరుమాండ్ల.వెంకటేశ్వర్లు (వెంకన్న) డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమంలో వేలాది మంది విద్యార్థులు, యువకులు, ఉద్యోగులు, రైతులు, కార్మికులు, కవులు, కళాకారులు, మహిళలు పాల్గొని రాష్ట్ర సాధన కోసం ఎన్నో త్యాగాలు చేశారని పేర్కొన్నారు. ఉద్యమ సమయంలో అనేక మంది కేసులు ఎదుర్కొని, జైలు శిక్షలు అనుభవించారని మరి కొందరు తమ విద్యా, ఉద్యోగ అవకాశాలను కోల్పోయారని గుర్తుచేశారు. అదే సమయంలో పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమ కారుల సమస్యలను పట్టించు కోలేదని విమర్శించారు. ప్రస్తుతం అధికారంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారులకిచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వారి త్యాగాలకు తగిన గౌరవం ఇవ్వాలని కోరారు. తెలంగాణ ఉద్యమంలోపాల్గొన్నప్రతిఉద్యమ కారుడినిగుర్తించివారికిప్రకటించిన సంక్షేమపథకాలు,ఆర్థిక సహాయం, ఇతర హామీలను ఆలస్యం చేయకుండా అమలు చేయాలని తెలంగాణ మాల పోరాట సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు (వెంకన్న) ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (TPUS)

**జూలై 21 నిజం న్యూస్:** ఉపాధ్యాయులు,ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యల పరిష్కారం ఆగస్టు1 న మహా ధర్నా పోస్టర్ ఆవిష్కరణ చేసిన శాఖా రాష్ట్ర కార్యదర్శి వోడ్నాల జగన్ మోహన్




### ప్రధాన డిమాండ్లు:-

1.పెండింగ్ పీఆర్సీ నివేదికను వెంటనే విడుదల చేసి 51% ఫిట్‌మెంట్ ప్రకటించాలి.

2.పెండింగ్‌లో ఉన్న 6 డీఏలను వెంటనే ప్రకటించాలి. పెన్షనర్స్ తో సహా అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి.

3.జూలాను రద్దు చేసి,అందరికీ పాత పెన్షన్ విధానం (ఊూలూ) అమలు చేయాలి.

4.2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు ఊూలూ అమలు చేసి,సుప్రీంకోర్టులో ప్రభుత్వం దాఖలు చేసిన ఘూలూను ఉపసంహరించుకోవాలి.

5.317 బాధితుల కోసం ఇచ్చిన 190 +.ూ ప్రకారం అప్లికేషన్లు అందరికి డిప్యుటేషన్ లు ఇవ్వాలి

6.మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 వర్తింపు చేస్తూ,వారిని విద్యాశాఖలో విలీనం చేయాలి.

7.కేజీబీవీ,సమగ్ర శిక్ష ఉద్యోగులు,పార్ట్‌టైమ్ ఇన్‌స్ట్రక్టర్లకు సమ్మె కాలపు జీతాన్ని వెంటనే చెల్లిస్తూ,మీూ అమలు చేయాలి.

8.అన్ని రకాల గురుకుల, రెసిడెన్షియల్,మైనారిటీ పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలి

10.జు.నూ పథకాన్ని పారదర్శకంగా అమలు చేయాలి. జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లోని అన్ని గుర్తింపు పొందిన సంఘాలకు ట్రస్ట్‌లో ప్రాతినిధ్యం కల్పించాలి. పూర్తి మార్గదర్శకాలు విడుదల చేసిన తర్వాతే ఉద్యోగుల వేతనాల నుంచి వాటా కోత విధించాలి.

11.జి.ఓ.నెం.25ను సవరించి,ప్రాథమిక పాఠశాలల్లో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా పోస్టులను భర్తీ చేయాలి.

12.ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు జూలై మొదటి వారంలోనే గ్రాంట్లు విడుదల చేయాలి.

13.ఉపాధ్యాయుల వార్షిక పదోన్నతులు,బదిలీల క్యాలెండర్‌ను వెంటనే విడుదల చేయాలి.

14.పార్ట్‌టైమ్ ఇన్‌స్ట్రక్టర్లకు 12 నెలల వేతనం చెల్లించాలి.

15.ఖూజ-2008 ప్రత్యేక ఉపాధ్యాయులకు 12 నెలల వేతనాన్ని చెల్లిస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలి.

ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రవణ్ కుమార్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రఘునాథ్ గౌడ్, తపస్ మండల అధ్యక్షులు బొల్గం శ్రీనివాస్, జిల్లా మండల బాధ్యులు కనుకయ్య, నరేందర్, రవీందర్, పర్శరాములు, నరేష్, సంపత్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు ఈ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నిర్వహిస్తున్న ఆగస్టు 1 న ఇందిరాపార్కు వద్ద ధర్నాలో ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉద్యమాన్ని విజయవంతం చేయవలసిందిగా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం కోరుతుంది.

## ఇష్టారాజ్యంగా ప్రైవేట్ విద్యా సంస్థల అధిక వసూళ్లు

నర్సరీ నుంచి పదో తరగతి వరకు తల్లిదండ్రుల వద్దా అధిక దోపిడీ

పుస్తకాల విక్రయ కేంద్రాలతో కుమ్మక్కై అధిక వసూళ్లు

చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న విద్యాశాఖ అధికారులు

ఆందోళనలో పేద, మధ్యతరగతి వర్గాలు




పాలకుర్తి, **జూలై 21 నిజం న్యూస్:** పిల్లల ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దాలనే తల్లిదండ్రుల ఆశలను కొన్ని ప్రైవేట్ విద్యా సంస్థలు వ్యాపారంగా మార్చుకున్నాయి. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రుల నడ్డివిరుస్తున్నాయి. జిల్లాలోని పాలకుర్తి ?మండల కేంద్రంలో పలు ప్రైవేట్ పాఠశాలల్లో నర్సరీ నుంచి పదో తరగతి వరకు ఫీజుల మోత మోగుతోంది. ఎలాంటి నియంత్రణ లేకుండా ఇష్టానుసారంగా వేలల్లో ఫీజులు వసూలు చేస్తుండటంతో పేద,మధ్యతరగతి తల్లిదండ్రులు తలలు పట్టుకుంటున్నారు. మరోవైపు పాఠశాల యాజమాన్యాలు నిర్దిష్ట బుక్‌స్టాండ్‌లతో రహస్య ఒప్పందాలు కుదుర్చుకుని.. నోట్‌బుక్స్,టెక్స్ట్‌బుక్స్, యూనిఫాంలను బయటి మార్కెట్ ధరకంటే అధిక రేట్లకు విక్రయిస్తూ అదనపు భారాన్ని మోపుతున్నాయని తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి. నిబంధనల ప్రకారం ప్రతి పాఠశాల యాజమాన్యం తాము వసూలు చేసే తరగతి వారీ ఫీజుల వివరాలను తప్పనిసరిగా పాఠశాల నోటీసు బోర్డులో ప్రదర్శించాలి. కానీ,ఎక్కడా ఈ నిబంధనను పాటించడం లేదు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్,సంబంధిత విద్యాశాఖ అధికారులు స్పందించి,ప్రైవేట్ విద్యా సంస్థల అడ్డగోలు ఫీజుల వసూళు ,,పుస్తకాల దందాలపై తక్షణ విచారణ జరపాలని..లేనియెడల తల్లిదండ్రులను ఏకం చేసి ఆందోళన చేపడతామని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

## వర్షాభావం వేళ ఆరుతడి పంటల సాగే ఉత్తమ మార్గం

మండల వ్యవసాయ అధికారి బోయినపల్లి రాము



మర్కుక్, **జూలై 21 నిజం న్యూస్:** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల పరిధి లోని నరసన్నపేట గ్రామంలో మంగళవారం ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి బోయినపల్లి రాము మాట్లాడుతూ, ఈ వానాకాలంలో ఎల్‌నినో ప్రభావం కారణంగా సాధారణం కంటే వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని రైతులకు తెలిపారు. ఈ పరిస్థితుల్లో అధిక నీటి అవసరం ఉండే పంటలకు బదులుగా తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటల వైపు రైతులు మొగ్గు చూపాలని అన్నారు. అధిక నీటి అవసరమున్న వరి పంట సాగును తగ్గించి, తక్కువ నీటితో సాగు చేయగల ఆరుతడి పంటలైన పత్తి, కంది, పెసర, మినుము, జొన్న, సజ్జ, మొక్కజొన్న వంటి పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. అలాగే, అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగిస్తూ, నేల తేమను కాపాడే యాజమాన్య పద్ధతులను పాటించాలని, వ్యవసాయ శాఖ సూచించిన పంటలనే సాగు చేసి నష్టాలను తగ్గించుకోవాలని రైతులకు వివరించారు. వాతావరణ పరిస్థితులను రైతులు ఎప్పటికప్పుడు గమనిస్తూ, వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటించాలని, అవసరమైన సాంకేతిక సలహాల కోసం తమ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని మండల వ్యవసాయ అధికారి కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గిల్క బాల నర్సయ్య, టెక్నికల్ అసిస్టెంట్ రాజు, పంచాయతీ కార్యదర్శి సతీష్ కుమార్, వార్డు సభ్యులు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లెలో ఘనంగా వన మహోత్సవం



గోరికొత్తపల్లి, **జూలై 21 నిజం న్యూస్:** గోరికొత్తపల్లి మండలంలోని కొత్తపల్లె గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ జవ్వాజీ రమేష్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు, రైతులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. పచ్చదనం పెంపొందించడమే వన మహోత్సవం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి బొంకూరి శ్రీకాంత్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు, రైతులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొని మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించారు.

## విద్యుత్ శాఖ డీఈ శ్రీధర్ శె ట్టి బదిలీ



నాగర్ కర్నూల్ జిల్లా **జూలై 21 నిజం న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని విద్యుత్ శాఖ డీఈ శ్రీధర్ శెట్టి బదిలీ. నాగర్‌కర్నూల్ నూతన డీఈగా సూర్యప్రకాశ్ నియామకం. టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్ ఉత్తర్వులు జారీ. శ్రీధర్ శెట్టికి హైదరాబాద్ సెంట్రల్ సర్కిల్‌కు బదిలీ బాలనగర్ ఏడీఈ సూర్యప్రకాశ్‌కు నాగర్‌కర్నూల్ డీఈగా పదోన్నతి. మూడేళ్లకు పైగా సేవలందించిన శ్రీధర్ శెట్టి స్థానంలో సూర్యప్రకాశ్. నాగర్‌కర్నూల్ డీఈగా సూర్యప్రకాశ్ బాధ్యతల స్వీకరణ.

## ముగింపు దశకు చేరిన SIR ప్రక్రియ.. మరో రెండు రోజులు కీలకం



ఇల్లందు **జూలై 21 నిజం న్యూస్:** ఇల్లందు మండలం రేపల్లెవాడ గ్రామపంచాయతీలో ూ×= ప్రక్రియ వేగంగా కొనసాగుతూ ముగింపు దశకు చేరుకుంది. అర్హులైన ప్రతి ఒక్కరి నమోదు పూర్తిచేసే లక్ష్యంతో పంచాయతీ స్థాయిలో చర్యలు ముమ్మరం చేశారు. సర్పంచ్ బానోత్ శారద ప్రత్యేక చొరవ తీసుకొని ప్రక్రియను పర్యవేక్షిస్తూ, ఎలాంటి లోపాలు లేకుండా పూర్తి చేసేలా సిబ్బందికి సూచనలు అందిస్తున్నారు. ఇప్పటివరకు రేపల్లెవాడలో 85 శాతం ూ×= నమోదు ప్రక్రియ పూర్తైనట్లు సర్పంచ్ తెలిపారు. మిగిలిన ప్రక్రియను మరో రెండు రోజుల్లో పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఎవరూ నిర్లక్ష్యం చేయకుండా అర్హులైన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని ఆమె కోరారు. ూ×= ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేసేందుకు పంచాయతీ సిబ్బంది, నాయకులు, ప్రజలు సహకరిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గిరిజన సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సొందే కుటుంబరావు

**జూలై 21 నిజం న్యూస్:భద్రాద్రి జిల్లా ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ లో 18, 19వ తేదీల్లో జరిగిన గిరిజన సమైక్య రాష్ట్ర మూడవ మహాసభలో మణుగూరు మండల ప్రాంతానికి చెందిన మాజీ ఎంపీటీసీ సోందే కుటుంబ రావు గిరిజన సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైనట్లు మంగళవారం గిరిజన సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన సోందే కుటుంంబరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మణుగూరు మండల గిరిజన సమైక్య సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. గిరిజన సమైక్యలో మండల స్థాయి నుండి,జిల్లా అధ్యక్షుడిగా, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా అంచలంచ లుగా ఎదిగి గిరిజనుల సమస్యల పట్ల వారు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని కోరారు. అలాగే జీవో నెంబర్ మూడును పునరు ద్ధరించాలని, గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు చేసే విధంగా పోరాడతానని తెలిపారు. అదేవి ధంగా ప్రభుత్వ మిగులు భూము లను నిరుపేద గిరిజనులకు ఇవ్వా లని,పోడు సాగుదారులపై అధి కారుల దాడులను నిలిపివే యాలని డిమాండ్ చేస్తానని అన్నారు. గిరిజన గ్రామాల్లో విద్యా వైద్యం విద్యుత్ ఏర్పాటు చేయాల ని,అటవీ హక్కుల చట్టాన్ని పక డ్బందీగా అమలు చేయాలని, ఏజెండా గా భవిష్యత్తులో గిరిజన సమస్యల పట్ల పోరాటం కొనసాగి స్తామని తెలిపారు. అదే విధంగా రాష్ట్ర పార్టీ ఇచ్చినటు వంటి ఈయొ క్క పదవికి న్యాయం చేస్తాన ని ఈ సందర్భంగా పేర్కొన్నారు. గిరిజన సమైక్య రాష్ట్ర ఉపాధ్య క్షులుగా సొందే కుటుంబరావు ఎన్నిక పట్ల మణుగూరు మండల గిరిజన సమైక్య నాయకులు బాడిశ సతీష్ కనితి సత్యనారాయణ,వజ్రా వెంక టేశ్వర్లు,కన్నెబోయిన ప్రసాద్,గార బోయిన నరేష్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.



# హెచ్‌సీఎల్ టెక్ విస్తరణ



హెచ్‌సీఎల్ టెక్నాలజీ..హైదరాబాద్‌లో నూతన సెంటర్‌ను ప్రారంభించింది. అంతర్జాతీయ క్లయింట్లకు కృత్రిమ మేధస్సు, డిజిటల్ ట్రాన్స్‌మిషన్ సొల్యూషన్స్ సేవలు అందించాలనే ఉద్దేశంతో నగరంలో కొత్తగా సెంటర్‌ను ఆరంభించినట్లు కంపెనీ సీఈవో, ఎండీ సీ విజయకుమార్ తెలిపారు. హై-టెక్ సిటీలో 3.20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ సెంటర్‌లో 5 వేల మంది కూర్చోవడానికి వీలుంటుందన్నారు.

**విప్రో కన్స్యూమర్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్**

హైదరాబాద్, జనవరి 21: విప్రో అనుబంధ సంస్థయైన విప్రో కన్స్యూమర్ కేర్ అండ్ లైటింగ్ సంస్థ..హైదరాబాద్‌లో ఐవోటీ ఆధారిత ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ప్రారంభించింది. రాష్ట్రంలో అత్యాధునిక లైటింగ్‌కు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని ఈ సెంటర్‌ను నెలకొల్పినట్లు, దేశంలో ఇది రెండో సెంటర్‌ని కంపెనీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, బిజినెస్ హెడ్ అనూజ్ ధీర్ తెలిపారు.

# ఐపీవో షేర్లలో ప్రీ-లిస్టింగ్ ట్రేడింగ్!

### పరిచయం చేసే యోచనలో సెబీ

### గ్రే మార్కెట్ కార్యకలాపాలకు చెక్ పెట్టడానికే



గ్రే మార్కెట్ కార్యకలాపాల నిరోధానికి ఐపీవో షేర్లలో ప్రీ-లిస్టింగ్ ట్రేడింగ్‌ను పరిచయం చేసే యోచనలో మార్కెట్ రెగ్యులేటర్ సెబీ ఉన్నది. ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీవో)లో కేటాయించిన షేర్లను ఇన్వెస్టర్లు వెంటనే అమ్ముకునేలా ఓ వ్యవస్థను తీసుకురావాలనుకుంటున్నట్టు సెబీ చైర్‌పర్సన్ మదాబీ పురీ బచ్ మంగళవారం ఇక్కడ తెలిపారు. తద్వారా గ్రే మార్కెట్ కార్యకలాపాలకు చెక్ పెట్టాలని చూస్తున్నట్టు చెప్పారు. రెండు అగ్రశ్రేణి ప్రాక్సీ అడ్వైజరీ సంస్థలు ఈ పనిలోనే నిమగ్నమయ్యాయని, త్వరలోనే ఓ పోర్టల్ ప్రారంభం కావచ్చన్నారు. సదరు లావాదేవీలన్నీ ఇందులో నిక్షిప్తమవుతాయని, కంపెనీల్లో పాలనాపరమైన ప్రమాణాలను నిర్వహించడంలోనూ ఇది దోహదపడగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

**సెబీ ఏం చేప్తున్నదంటే..**

ఇటీవలికాలంలో దేశీయ స్టాక్ మార్కెట్లలోకి పెద్ద ఎత్తున ఐపీవోలు వస్తున్న విషయం తెలిసిందే. అలాగే లిస్టింగ్ రోజున భారీ లాభాలనూ నమోదు చేస్తున్న సంగతీ విదితమే. కానీ దీనికి కారణం గ్రే మార్కెట్ కార్యకలాపాలేనని సెబీ అంటున్నది. ఐపీవో ముగిసిన దగ్గర్నుంచి షేర్లు స్టాక్ మార్కెట్లలో నమోదు కావడానికి మధ్య ప్రస్తుతం 3 రోజుల విరామం ఉంటున్నది. ఈ సమయంలో ఇన్వెస్టర్లు, ఆథరైజ్డ్ కాని డీలర్ల నడుమ అనధికార, నియంత్రణలేని క్రయవిక్రయాలు ఎక్కువగా జరుగుతున్నాయి. వీటినే గ్రే మార్కెట్ కార్యకలాపాలుగా పేర్కొంటున్నారు. అందుకే అనధికారికంగా జరుగుతున్న ఈ లావాదేవీలకు.. మదుపరులు కోరుకుంటే సక్రమ రీతిలో ఎందుకు జరుగడానికి అవకాశం ఇవ్వొద్దని ఆలోచించామని బచ్ చెప్తున్నారు. ఐపీవోలో షేర్ల కేటాయింపు జరిగిందంటే అది లీగలేనని, వాటిని అమ్ముకునే హక్కు కొన్నవారికి ఉంటుందని చెప్పారు. అందులో భాగంగానే ఐపీవో షేర్లలో ప్రీ-లిస్టింగ్ ట్రేడింగ్‌కు అనుమతిచ్చే దిశగా వెళ్తున్నట్టు తెలిపారు.

## హైదరాబాద్‌లో హెచ్‌సీఎల్ టెక్ కొత్త డెలివరీ సెంటర్ ప్రారంభం..!



ప్రముఖ ఐటీ దిగ్గజం హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ హైదరాబాద్‌లోని తన గ్లోబల్ డెలివరీ ఫుట్ ప్రింట్ ను విస్తరిస్తున్నట్లు తెలిపింది. హైటెక్ సిటీలో 5000 మంది ఉద్యోగులు పని చేయగల సామర్థ్యం గల కొత్త సెంటర్‌ను ప్రారంభిస్తున్నట్లు మంగళవారం ప్రకటించింది. హైటెక్, లైఫ్ సైన్సెస్, ఫైనాన్సియల్ సర్వీసెస్‌కతీతంగా ప్రపంచవ్యాప్తంగా పలు పారిశ్రామిక క్లయింట్లకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ ట్రాన్స్‌పర్మేషన్ సొల్యూషన్స్, క్లౌడ్ సొల్యూషన్స్ అందించడానికి ఈ కొత్త సెంటర్ ఉపకరిస్తుంది. హైటెక్ సిటీలో 3.20లక్షల ఎస్ఎఫ్టీ విస్తీర్ణంలో హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ న్యూ సెంటర్ ప్రారంభించింది. సుస్థిర వ్యాపార పద్ధతులకు కట్టుబడి సేవలందిస్తున్నట్లు తెలిపింది. 'అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా మౌలిక వసతులు, అత్యంత నాణ్యతతో కూడిన ప్రతిభావంతులకు వేదిక హైదరాబాద్. లోకల్ టెక్నాలజీ ఎకోసిస్టమ్‌కు అనుగుణంగా గ్లోబల్ క్లయింట్ బేస్‌కు సేవలందు అందుబాటులోకి తెస్తుందీ న్యూ సెంటర్' అని హెచ్‌సీఎల్ టెక్ సీఈఓ కం మేనేజింగ్ డైరెక్టర్ సీ విజయ్ కుమార్ తెలిపారు. 2007 నుంచి హెచ్‌సీఎల్ టెక్నాలజీ హైదరాబాద్‌లో సేవలందిస్తున్నది. కొత్త సెంటర్‌తోపాటు 8,500 మంది కూర్చుని పని చేసే సామర్థ్యం కలిగి ఉంటుంది. ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ), ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ (ఐఐఐటీ), ఉస్మానియా యూనివర్సిటీల నుంచి వచ్చే ప్రతిభావంతులను నియమించుకుంటూ ఐటీ సేవలందిస్తోంది హెచ్‌సీఎల్ టెక్నాలజీస్.

# మార్కెట్‌కు ట్రంప్ సెగ

### మళ్లీ వాణిజ్య యుద్ధానికి తెరతీస్తారన్న అంచనాలు

### భారీ నష్టాల్లో దేశీయ సూచీలు

### సెన్సెక్స్ 1,235, నిఫ్టీ 320 పాయింట్లు డౌన్



దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీ నష్టాలకు లోనయ్యాయి. ఉదయం ఆరంభంలో లాభాల్లో కదలాడినా.. ఆ తర్వాత నష్టాల్లోకి జారుకున్నాయి. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 1,235.08 పాయింట్లు లేదా 1.60 శాతం కోల్పోయి 75,838.36 వద్ద ముగిసింది. ఒకానొక దశలోనైతే 1,431.57 పాయింట్లు పడిపోయింది. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ కూడా 320.10 పాయింట్లు లేదా 1.37 శాతం దిగజారి 23,024.65 వద్ద స్థిరపడింది. గత ఏడాది జూన్ 6 తర్వాత ఈ స్థాయికి సూచీ రావడం ఇదే తొలిసారి. కాగా, ఇంట్రా-డేలోనైతే 367.90 పాయింట్లు పతనమైంది.

**ఇదీ సంగతి..**

అమెరికా కొత్త అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. మళ్లీ వాణిజ్య యుద్ధానికి తెరతీస్తారన్న అంచనాలు మార్కెట్ సెంటిమెంట్‌ను ఒక్కసారిగా దెబ్బతీశాయి. అగ్రరాజ్య రక్షణాత్మక ధోరణులతో ఇతర దేశాల ఆర్థికావకాశాలు క్షీణిస్తాయన్న భయాందోళనలు మదుపరుల్లోనూ చెలరేగాయి. ఫలితంగా స్టాక్ మార్కెట్లలో అలజడి చోటుచేసుకున్నది. నిజానికి ఎన్నికల ప్రచారంలోనే పొరుగు దేశాల నుంచి తమ దేశంలోకి దిగుమతయ్యే వస్తూత్పత్తులపై సుంకాలను 10 నుంచి 20 శాతం విధిస్తామని, చైనా నుంచి వస్తున్నవాటికైతే టారీఫ్‌లు 60 శాతంగా ఉంటాయని ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. గతంలో అధ్యక్షుడిగా ఉన్నప్పుడూ ట్రంప్.. సుంకాల సమరానికి కాలు దువ్విన సంగతి విదితమే. ఈ క్రమంలో ఇప్పుడూ అదే సంకేతాలు వస్తున్నాయి. వచ్చే నెల మొదలు కెనడా, మెక్సికోల నుంచి జరిగే దిగుమతులపై దాదాపు 25 శాతం సుంకాలు విధించే యోచనలో ఉన్నామని ట్రంప్ సోమవారం ప్రకటించారు. ఆ రెండు దేశాల నుంచి అమెరికాలోకి పెద్ద ఎత్తున అక్రమ వలసలు జరుగుతున్నాయని, నార్కోటిక్స్ వస్తున్నాయని ట్రంప్ ఆరోపిస్తున్నారు. వీటిని అరికట్టేందుకే సుంకాలను పెంచాలని చూస్తున్నట్టు చెప్పారు. మున్ముందు ఇతర దేశాలపైనా ట్రంప్ ఇదే దుందుడుకు వైఖరి ఉంటుందన్న అంచనాలొస్తున్నాయి.

**రంగాలవారీగా..**

రియల్టీ రంగ షేర్లు గరిష్ఠంగా 4.22 శాతం నష్టపోయాయి. కన్స్యూమర్ డ్యూరబుల్స్ 3.99 శాతం, సర్వీసెస్ 2.86 శాతం, పవర్ 2.63 శాతం, టెలికం 2.52 శాతం చొప్పున తగ్గాయి. జొమాటో షేర్ విలువ అత్యధికంగా 10.92 శాతం పడిపోగా.. ఎన్టీపీసీ, అదానీ పోర్ట్స్, ఐసీఐసీఐ బ్యాంక్, ఎస్బీఐ, రిలయన్స్ ఇండస్ట్రీస్, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, టెక్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంక్ షేర్లూ పతనమయ్యాయి. ఇక ఆసియా మార్కెట్లలో జపాన్, హాంకాంగ్ సూచీలు లాభపడగా.. చైనా, దక్షిణ కొరియా ఇండెక్స్‌లు నష్టపోయాయి. కాగా, విదేశీ సంస్థాగత మదుపరులు ఒక్కరోజే రూ.5,920 కోట్ల పెట్టుబడుల్ని వెనక్కి తీసుకున్నట్టు స్టాక్ ఎక్స్ఛేంజ్ గణాంకాలు చెప్తున్నాయి.

**మార్కెట్ విలువ డౌన్**


స్టాక్ మార్కెట్ల భారీ నష్టాలతో ఆయా కంపెనీల మార్కెట్ విలువ కూడా అదే రీతిలో క్షీణించింది. ఈ ఒక్కరోజే మదుపరుల సంపద రూ.7.52 లక్షల కోట్లు ఆవిరైపోయింది. బీఎస్ఈ నమోదిత కంపెనీల మార్కెట్ విలువ రూ. 7,52,520. 34 కోట్లు తరిగిపోయి రూ.4,24,07, 205.81 కోట్లు లేదా 4.90 ట్రిలియన్ డాలర్లకు పరిమితమైంది. బీఎస్ఈలో మొత్తం 4,088 షేర్లు ట్రేడ్ అవగా, 2,881 షేర్లు నష్టపోయాయి. మిడ్‌క్యాప్ 2 శాతం, స్మాల్‌క్యాప్ 1.94 శాతం చొప్పున నిరాశపర్చాయి.

**నష్టాలకు ప్రధాన కారణాలు**

- అమ్మకాల ఒత్తిడిలో మదుపరులు
- వాణిజ్య యుద్ధం దిశగా ట్రంప్ అడుగులు
- అంతర్జాతీయ మార్కెట్‌లో అనిశ్చిత వాతావరణం
- భారత్ నుంచి తరలిపోతున్న విదేశీ సంస్థాగత పెట్టుబడులు
- డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ పతనం

## ట్రంప్ సుంకాల ఎఫెక్ట్.. దేశీయ స్టాక్ మార్కెట్లలో

# రూ.7.52 లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరి..!



దేశీయ స్టాక్ మార్కెట్లలో ఇన్వెస్టర్లు భారీగా విక్రయానికి దిగడంతో బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల్లో ఇన్వెస్టర్ల సంపద రూ.7.52లక్షల కోట్లు హరించుకుపోయింది. మంగళవారం బీఎస్ఈ ఇండెక్స్ సెనెక్స్ 1,235 పాయింట్లకు పైగా నష్టపోయింది. దీంతో బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.7,52,520.34 కోట్లు పతనమై రూ.4,24,07,205.81 కోట్ల (4.90 లక్షల కోట్ల అమెరికా డాలర్లు)కు చేరుకుంది. బీఎస్ఈలోని 4,088 షేర్లలో 2,881 స్టాక్స్ పతనం అయ్యాయి. కేవలం 1,106 షేర్లు లాభ పడితే, 101 స్టాక్స్ యధాతథంగా ముగిశాయి. బీఎస్ఈ ఇండెక్స్ సెనెక్స్ 1,235.08 పాయింట్లు (1.60 శాతం) నష్టంతో 75,838.36 పాయింట్ల వద్ద ముగిసింది. ఇంట్రాడే ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 1,431.57 పాయింట్లు నష్టపోయి 75,641.87 పాయింట్ల కనిష్ట స్థాయికి పడిపోగా, తిరిగి 77,337.36 పాయింట్ల గరిష్టానికి చేరుకుంది. "దేశీయ స్టాక్ మార్కెట్లు సానుకూలంగా ట్రేడింగ్ సాగినా నష్టాలతోనే ముగిశాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించే సుంకాలపై అనిశ్చితితో విదేశీ ఇన్వెస్ట్మెంట్ సంస్థలు, ఇన్వెస్టర్లు షేర్ల అమ్మకానికి దిగారు. దీనికి తోడు దేశీయ కార్పొరేట్ సంస్థల తృతీయ త్రైమాసికం ఆర్థిక ఫలితాలు నిరాశ పరిచాయని స్టోక్‌బాక్స్ సీనియర్ టెక్నికల్ అనలిస్ట్ అమేయ రణదివే చెప్పారు. తృతీయ త్రైమాసికం ఆర్థిక ఫలితాలు బలహీనంగా ఉంటడంతో ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ జోమాటో షేర్లు 10.92 శాతం పతనం అయ్యాయి. బీఎస్ఈలో ఎన్టీపీసీ, అదానీ పోర్ట్స్, ఐసీఐసీఐ బ్యాంకు, భారతీయ స్టేట్ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, టెక్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంక్ తదితర స్టాక్స్ భారీగా నష్టపోయాయి. కేవలం అల్ట్రాటెక్ సిమెంట్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేర్లు మాత్రమే లాభ పడ్డాయి. బ్రాడర్ మార్కెట్‌లో బీఎస్ఈ మిడ్ క్యాప్ రెండుశాతం, స్మాల్ క్యాప్ 1.94 శాతం నష్టపోయాయి. బీఎస్ఈలో రియాల్టీ 4.22 శాతం నష్టపోగా, తర్వాతి స్థానాల్లో కన్జ్యూమర్ డ్యూరబుల్స్ 3.99 శాతం, కన్జ్యూమర్ డిస్క్రిషనరీ 2.90 శాతం, సర్వీసెస్ 2.86 శాతం, పవర్ 2.63 శాతం, టెలికమ్యూనికేషన్స్ 2.52 శాతం, యుటిలిటీస్ 2.35 శాతం నష్టపోయాయి. బీఎస్ఈలోని 13 సెక్టార్లు నష్టాలతోనే ముగిశాయి. రియాల్టీ, కన్జ్యూమర్ డ్యూరబుల్ సెక్టార్లు అధిక ఒత్తిడికి గురయ్యాయి. ఇదిలా ఉంటే మంగళవారం కల్లా విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.5,920 కోట్ల విలువైన పెట్టుబడులు ఉపసంహరించారు.

# నా మొదటి సంపాదన రూ.10,000



ప్రముఖ పారిశ్రామికవేత్త, అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీ తన వ్యాపార, పారిశ్రామిక ప్రస్థానాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. జీవిత అనుభవాలతోనే ఎవరికైనా వివేకం వస్తుందన్నారు. విజ్ఞానం మాత్రం బాగా చదివితేనే వస్తుందన్నారు. అహ్మదాబాద్‌లో అదానీ గ్రూప్ ఏర్పాటు చేసిన అదానీ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆయన ఈ జీవిత సత్యాలు చెప్పారు. కాలేజీ మానేసి 16 ఏళ్ల వయసులో కేవలం రైలు టిక్కెట్‌కు సరిపడా డబ్బులతో ముంబై చేరిన తాను ఎన్ని కష్టాలు పడిందీ వివరించారు. చిన్న వయసులోనే బతుకుదెరువు కోసం ముంబై చేరడం, అక్కడ ఒక వజ్రాల ట్రేడింగ్ కంపెనీలో చేరి మూడేళ్లలోనే ఆ వ్యాపారంలోని మెళకువలు ఆకళింపు చేసుకుని వజ్రాల ట్రేడింగ్ కోసం సొంత బ్రోకరేజీ సంస్థను ఏర్పాటు చేసిన విధానాన్ని వివరించారు. ఈ బ్రోకరేజీ వ్యాపారంలో 1981లో 19 ఏళ్ల వయసులో తొలి ట్రేడింగ్‌లోనే రూ.10,000 కమీషన్ సంపాదించిన విషయాన్నీ ఆయన వెల్లడించారు. 'ఒక జపాన్ కొనుగోలుదారుడితో నేను జరిపిన మొదటి ట్రేడింగ్ నాకు ఇంకా గుర్తుంది. ఆ తొలి ట్రేడింగ్‌లోనే నాకు రూ.10,000 కమీషన్ లభించింది. అప్పుడు నా వయసు 19 సంవత్సరాలు. ఒక ఔత్సాహిక వ్యాపారవేత్తగా అది నా తొలి ప్రయాణం' అన్నారు. అంచెలంచెలుగా ఎదిగా: ఆ తరువాత అహ్మదాబాద్‌కు తిరిగి వచ్చి తన అన్న కొనుగోలు చేసిన ఒక చిన్న పీవీసీ ఫిల్మ్ ఫ్యాక్టరీ నడపడంలో సహాయ పడడం, 1988లో సొంతంగా అదానీ ఎక్స్‌పోర్ట్స్ పేరుతో కమోడిటీస్ ట్రేడింగ్ సంస్థను ఏర్పాటు చేసి, అంచెలంచెలుగా ఎలా వివిధ వ్యాపారాల్లో ఎదిగిందీ అదానీ విద్యార్థులకు వివరించారు. జీవితంలో ఎన్ని అపజయాలు, ఎదురుదెబ్బలు తగిలినా ఎదగాలనే లక్ష్యం నుంచి నీరుగారి పోవద్దని విద్యార్థులను కోరారు. జీవితంలో ఎదగాలని కలలు కనడం సంపన్నులకు మాత్రమే పరిమితమైన సొత్తు కాదన్నారు.

## భారత్ నుంచి బ్రిటన్ దోచుకున్న సొమ్ము రూ.5,607 లక్షల కోట్లు

### అందులో సగం 10 శాతం సంపన్నుల చేతుల్లోకే..

### జూఆ డబ్బుతో లండన్ ఉపరితల భాగాన్ని

### 50 పౌండ్ల నోట్లతో నాలుగు సార్లు కప్పేయొచ్చు..



శతాబ్దకాలానికి పైగా భారత్‌ను పాలించిన బ్రిటన్ మన దేశ సంపదను భారీగా కొల్లగొట్టిన విషయం అందరికీ తెలిసిందే. భారత్ నుంచి బ్రిటన్ ఎంత మేర దోచుకుందనే విషయంపై ఆక్స్‌ఫామ్ ఇంటర్నేషనల్ బయటపెట్టింది. 1765 నుంచి 1900 మధ్య కాలంలో జరిగిన వలస పాలనలో బ్రిటన్ మన దేశం నుంచి ప్రస్తుత విలువ ప్రకారం 64.82 లక్షల కోట్లు డాలర్లు (సుమారు రూ.5,607 లక్షల కోట్లు) దోచుకుందని ఆక్స్‌ఫామ్ తాజా నివేదిక అంచనా వేసింది. అందులో 52 శాతం.. అంటే 33.8 లక్షల కోట్ల డాలర్లు (రూ.2,924 లక్షల కోట్లు) 10 శాతం సంపన్నుల జేబుల్లోకే వెళ్లిందని నివేదిక పేర్కొంది. ఆ డబ్బుతో బ్రిటన్ రాజధాని లండన్ ఉపరితల భాగాన్ని 50 పౌండ్ల నోట్లతో నాలుగు సార్లు కప్పేయవచ్చని అంటోంది. ప్రస్తుతం యునైటెడ్ కింగ్‌డమ్‌లోని చాలావరకు కుబేర కుటుంబాల సంపద వలసపాలన సమయంలో ఆర్జించిందేనని రిపోర్టు పేర్కొంది. 1750లో ప్రపంచ పారిశ్రామిక ఉత్పత్తిలో దాదాపు 25 శాతం వాటా భారత ఉపఖండానిదేనని, 1900 నాటికది 2 శాతానికి పడిపోయిందని ఆక్స్‌ఫామ్ నివేదిక వెల్లడించింది.